పోరాడు ! ప్రజల హక్కులకై పోరాడుదాం !! సాధించు !!!

# SIRCILLA CITIZEN WELFARE ASSOCIATION

H.No. 5-6-33, siddulawada, SIRCILLA - 505 301, Dist : Rajanna Sircilla. T.G.

## సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి

స్వచ్ఛంద సంస్థ (రి.నెం. 942/2004)

E-mail : biyyamkarsrinivas9@gmail.com

President : **BIYYAMKAR SRINIVAS** Cell : 9866795444

**email: secy-tgerc@telangana.gov.in** తేది: 22/01/2026

**శ్రీయుత గౌరవనీయులైన కార్యదర్శి,**

**తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి,**

**హైదరాబాద్ గారికి**

ఆర్యా !

విషయం :- తేది: 04.03.2026 రోజున తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కమీషన్ వారు సహకార విద్యుత్ సరఫరా సంఘం సిరిసిల్లలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న "బహిరంగ విచారణ"లో బియ్యంకార్ శ్రీనివాస్ యొక్క వినతులకు సంబంధించిన సమాచారం గురించి

-----

తేది: 21.02.2024 నాడు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కమీషన్ సెక్రటరీ గారు తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ఎనర్జీ డిపార్మెంట్, హైదరాబాద్ గారికి లేఖ నెంబర్ Lr.No. TSERC/Secy/Tariff/F.No.E-500730/D, No. 139/24, Dated: 21.02.2024 ద్వార సెస్ సంస్థను TGNPDCL లో విలీనం చేయాలని లేఖ ఇచ్చినారు. ఇట్టి లేఖలో 9వ అంశం ఆడిట్ విచారణలో అందిన సమాచారం ప్రకారం సెస్ సంస్థ స్టోర్ సెక్షన్ మరియు ఖర్చుల సెక్షన్‌కు సంబంధించిన లెక్కలు ఎప్రిల్ 2020 కంటె ముందు ఉన్న రికార్డులు సెస్‌సంస్థలో అందుబాటులో లేవని మీరు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఇట్టి లేఖ ద్వారా తెలియజేసినారు. కాని వాస్తవానికి ఇది తప్పుడు సమాచారం. తేది: 08.06.2023లో 49వ సెస్ మహాసభలో (తేది: 01.04.20218 నుండి 31.03.2022) వరకు సెస్ సంస్థ యొక్క ఆదాయ-వ్యయాలు మరియు ఆస్తులు-అప్పులు మరియు జమ ఖర్చులతో సహకార శాఖ జిల్లా ఆడిట్ అధికారితో ఆడిట్ సర్టిఫికెట్ తీసుకొని, సెస్ మహాసభలో ప్రవేశపెట్టి ఆమోదం పొందినారు. కానీ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి వారికి సెస్ మేనేజింగ్ డైరెక్టర్ గారు ఎప్రిల్ 2020 కంటె ముందు లెక్కలు అందుబాటులో లేవని ఎందుకు తప్పుడు సమాచారం ఇచ్చినారు. దీని వలన సెస్ సంస్థలో జరుగుతున్న ఆర్థిక లావాదేవీల పై అనుమానం కలుగుతోంది. తేది: 8.1.2026 రోజున తమరికి సమర్పించిన ధరఖాస్తుకు ఇది అనుబంధం.

కావున మీరు ఇట్టి విషయం పై బహిరంగ విచారణ కార్యక్రమంలో సెస్ వినియోగదారులకు సరియైన సమాచారం ఇవ్వాలని కోరుతున్నాము.

ఇట్లు

( బియ్యంకార్ శ్రీనివాస్ )

అధ్యక్షులు

సిరిసిల్ల సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్,